ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

121956

పంపుటి 15
సంచిక 33

విజయవాడ, ఆగస్టు 2, 1974 శుక్రవారం

6 పేజీలు
25 పైసలు

విజయ్ నికేతన్
గాంధీ నగర్ — హిందూ హైస్కూలు ఎదుట — విజయవాడ-3
ఇంటర్మీడియెట్ దాటేవరకు కలుకుండగనే ఇంగ్లీషు మీడియంలోకూడా చేరు పొందవచ్చును. మెడికల్ ఎంట్రెన్సులకు ఇంటర్ తప్పినవారికి 5-8-74నుండి క్లాసులు ప్రారంభం. ఉద్యోగస్థులకు రాత్రి తరగతులు హాస్టలు వసతి కలదు. ప్రిన్సిపాల్: మోచర్ల సూర్యనారాయణమూర్తి

విజయంగ్యారంటీ:- తప్పితే తరువాత పరీక్షకు ఉచితముగా శిక్షణ ఇవ్వబడును

విద్యార్థుల నిర్బంధ సేవ

న్యూఢిల్లీ, ఆగస్టు 1— విద్యార్థులు తమ చదువు ముగిసిన అనంతరం విధిగా రెండేళ్ళపాటు గ్రామీణ ప్రాంతాలలో సర్వీస్ చేయాలన్న నిబంధనతో కూడిన "నాండ్" పద్ధతిని ప్రవేశపెట్టాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లు ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు

'క్రమంగా ధరలు తగ్గుముఖం పడతాయి'

కొత్తపన్నుల ప్రతిపాదనలపై ఆర్థిక శాఖ అధికారుల వివరణ

లోకం తీరు

"మంత్రిగారు ఢిల్లీరూరా తిరుగుతున్నారట, ప్రతి పుస్తకాల షాపుకీ!"

"పాపం, ఆయనకు ఏ తరగతి పుస్తకాలు కావలసి వచ్చాయో?"

న్యూఢిల్లీ, ఆగస్టు 1— కొత్తగా తలపెట్టిన 232 కోట్ల రూపాయల కొత్త పన్నుల వలనా, పెరుగుతున్న మధ్యతరగతి ఉపయోగించే కొన్ని వస్తువుల ధరలు వెంటనే పెరిగినప్పటికీ కాలక్రమంలో సాధారణ ధరలస్థాయి తగ్గుతుందని ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ మన్‌మోహన్ సింగ్ తెలియజేశారు.

ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్న విలేకరుల గోష్ఠిలో వేరు మాట్లాడుతూ వివిధ వస్తువులపై విధించిన పన్నుల ప్రభావం, వాటిలో ఎక్కువ భాగం పూర్తి తయారు అయిన వస్తువులగాక, ముడి సరుకులే పన్ను పరిధిలో వుండును. ఏ మేరకు పెరుగుతుందో ఈ రకాలే చెప్పడం కష్టమని డాక్టర్ సింగ్ అన్నారు.

ప్రవ్యోల్బణాన్ని ఉపయోగించుకుని లాభాలు పంచాలనుకున్న వ్యాపారులకు సుంకం పరిధిలో సమీకరించడం కొత్త పన్నుల ప్రధాన ప్రయోజనమని, అందువల్ల అసంపూర్తిగా తయారైన వస్తువుల ధరలు పెరగవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు.

అయినప్పటికీ, గిరాకీ తగ్గింది. ఆ విధంగా ధరల పెరుగుదలను అరికట్టడం రెండవ ఆర్థిక బిల్లు మౌలిక వ్యూహమని ఆయన వివరించారు. వాటికాకి విధించిన వస్తువులపై గాక, వస్తువులు విధించడానికి వీలు తయారైన వస్తువులను ఆర్థిక మంత్రి ఎందుకు ఎన్నిక చేసుకున్నారో తాను చెప్పజాలనన్నారు.

ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ హెచ్. ఎస్. రే మాట్లాడుతూ, పీమెంటుపై విధించిన పన్ను 50 కిలోగ్రాముల సంచులకు 53 పైసలు మాత్రమేనని చెప్పారు. ఉక్కు కడ్డీలపుడి లైన వాటిపై టన్నుకు 41 రూపాయలని ఆయన వివరించారు.

ఈ సంవత్సరం రెండవ వర్యాయం పన్నులు విధించిన తరువాత బడ్జెట్టులో లోటు ఎంత వుంటుందో తాను చెప్పజాలనని శ్రీ రే, రెవెన్యూ శాఖ కార్యదర్శి శ్రీ అజిత్ మజుందార్ అన్నారు. అయితే, రూ 125 కోట్ల రూపాయలకు మించకూడదని మొదట జేసిన నిర్ణయానికి కట్టుబడివుండడం జరుగుతుందని వారు తెలియజేశారు.

బడ్జెట్టులో లోటు ఇప్పుడు ఎంత వుంటుందో చెప్పకపోవడం అజ్ఞానంవల్ల కాదని, ఆనేక ఇతర మంత్రిత్వ శాఖలు ఇంకా తమ వ్యయాలను తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నదని శ్రీ రే తెలియజేశారు. అది పూర్తి అయ్యే వరకు ఊహించడం కష్టమని ఆయన అన్నారు.

వస్తుత ప్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి గరిష్ఠ స్థాయిలో ఉత్పత్తి పెంచడమే మార్గమని శ్రీ మజుందార్ మరికొన్ని చర్యలకు సమాధానం చెబుతూ అంగీకరించారు. కాని, ప్రవ్యోల్బణ పరిస్థితిలో కొత్త యూనిట్లను ఎర్పాటుజేసే బదులు ప్రస్తుతం వున్నవాటి ఉత్పత్తి శక్తిని పూర్తిగా ఉపయోగించుకోవడం ద్వారా సాధించవచ్చునని ఆయన గుర్తుచేశారు.

అత్యవసరంకాని లేదా తక్కువ అత్యవసరమైన వాటిపై ప్రభుత్వ పెట్టుబడులలో కోత విధించినట్లగాని ప్రణాళిక పెట్టుబడులలో కోత వుండవచ్చునని శ్రీ మజుందార్ స్పష్టం చేశారు.

రాగి, జంకులపై ప్రస్తుతం విధించిన అదనపు పన్నుల ప్రభావం, ప్రభుత్వ రంగంలోని యూనిట్ల ఉత్పత్తిపై పుడబోవని ఆయన చెప్పారు. ఉక్కు ఇనుపతుల ధరలను తిరిగి పరిశీలించి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉక్కు నియంత్రిత వ్యవహారాల సంస్థదని ఆయన చెప్పారు. మధ్య దళారీలు ఎక్కువ లాభాలు సంపాయించకుండా ఆ సంస్థ చూడవలసి వుందన్నారు.

బ్యాంకులు సంపాయించే వడ్డీ— విధించే పన్ను, అంతిమంగా వినియోగదారులపైకి నెట్టివేయడం హాస్యాస్పదమని మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ డాక్టర్ మన్‌మోహన్ సింగ్ తెలియజేశారు. అయినప్పటికీ, ఈ పన్ను ప్రభావం అన్ని తీసుకునే బాధ్యత వుంటుందని. ఆపేందుకు ప్రవ్యోల్బణం అదుపుతప్పకుండా ఆయన అన్నారు.

ఈ కొత్త పన్నుల ప్రభావం ఎగుమతులపై వుండబోవని డాక్టర్ సింగ్ మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దేశంలో గిరాకీ తగ్గింపడంవల్ల, ప్రవ్యోల్బణ వ్యతిరేక చర్యల ప్రభావం వల్ల ఎగుమతులు ఎక్కువ కావడానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.



ఉపరాష్ట్రపతి పదవికి

శ్రీ జట్టి: కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 1— ఉపరాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఒరిస్సా గవర్నర్ శ్రీ వి. వి. జట్టిని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

పార్లమెంటరీ బోర్డు నేడిక్కడ సమావేశమై ఆ నిర్ణయం తీసుకొన్నది. సమావేశం ఆరగంట ఉపేపు జరిగింది.

నిందనలను రూపొందించడానికి వచ్చే వారం వర్కింగ్ కమిటీ సమావేశంకావాలని కూడా బోర్డు నిర్ణయించింది.

ఇటీవల జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో రూపొందించిన పార్టీ మానవ నిబంధనావళి కింద రూల్సును నిర్ణయించడానికి వర్కింగ్ కమిటీ సమావేశంకావాలని పార్లమెంటరీబోర్డు నిర్ణయించింది.

జీవిత విశేషాలు

ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ జట్టి దానస్వీకారానికి చెప్పుకోదగినంత రాజకీయ నైపుణ్యం, సరిహద్దులేనిదక్షత వుంది.

కర్నాటక రాజకీయాలలో ఆయన పైకి రావడం విజయాన్ని సాధించిన యోధుని కథ గుర్తుకు వస్తుంది.

ఆవిర్భవ బొంబాయి రాష్ట్రం నుంచి కర్నాటక రాజకీయాలలో ప్రవేశించినప్పుడు ఆయన ఎవరో ఎమంగా ఎవరికీ తెలియదు. అ కాలంనుంచి శ్రీ జట్టి రెండు సంవత్సరాల వ్యవధిలో శ్రీ నిజలింగప్పకు ఉద్యానవన చెప్పే ముఖ్యమంత్రి అయ్యారు.

శ్రీ జట్టి దానస్వీకారం జట్టి అసలు న్యాయవాది రాజకీయాలలోకి వచ్చారు.

బీజాపురం జిల్లా జమఖండి స్టేట్‌లో శ్రీ జట్టి రాజకీయ జీవితం ప్రారంభించారు. జమఖండిలోనే ఆయన 1912 సెప్టెంబరు నవంబరు తేదీన జన్మించారు. ప్రాథమికంగా విద్యాభ్యాసం అక్కడే జరిగింది.

ప్రజా పరిషత్‌లో ఆయన చురుకైన సభ్యుడు. జమఖండి స్టేట్ సహకారాన్నిలో సంస్థీకరించేవరకు ఆయన ముఖ్యమంత్రిగానే వున్నారు. విశేషమైన తరువాత బొంబాయి అసెంబ్లీలో జమఖండి సభ్యుడుగా వున్నారు.

అనంతరం బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వి. డి. దేశాయి పార్లమెంటరీ సెక్రటరీగా నియమించారు. ఆరోగ్య శాఖ ఉపమంత్రిగా ప్రమోషన్ లభించింది.

1956 లో భాషా రాష్ట్రాలు ఏర్పడిన తరువాత మైసూర్ అసెంబ్లీకి ఎన్నికై భూసంస్కరణల కమిటీ చైర్మన్‌గా నియమింపబడారు.

1958 నుంచి వారుగు సంవత్సరాలు మంత్రి అయిన తరువాత ఆర్థిక మంత్రిగా, ఆహార శాఖ మంత్రిగా మంత్రివర్గంలో కొనసాగారు.

1968 లో పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నరుగా నియమింపబడిన తరువాత కర్ణాటక రాజకీయాలనుంచి శ్రీ జట్టి నిష్క్రమించారు.

ఉక్కు కేటాయింపు పై త్వరలో కొత్త విధానం

"రూక విలువను మార్చే ఉద్దేశంలేదు"

ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 1— పార్లమెంటులో రూపాయి మారకం విషయంలో ప్రస్తుతం అమలులో వున్న ఎన్నిక్కలలో ఎటువంటి మార్పులు చేసే ఉద్దేశంలేదని నేడు కేంద్ర ప్రభుత్వం అధ్యక్ష మంత్రిత్వ శాఖ ప్రతినిధి స్పష్టంచేశారు. హాంగ్‌కాంగ్‌లో పంచరంగులకుండా రూపాయి విలువ మారకం రేటులో మార్పు చేసినప్పటికీ కొంత ప్రయోజనకరంగా వుండవచ్చు కాబట్టి, వర్తకులు అవలంబిస్తున్న కూడా పెంచడానికి వీలుకలుగుతుందని ఆర్థిక వ్యవహారాల మాజీ కార్యదర్శి డాక్టర్ ఐ. జి. పటేల్ చేసిన సూచనపై అభిప్రాయాన్ని కోరగా శ్రీ ఎం. జి. కొరి ఈ విధమైన ప్రకటన చేశారు. ఆయన పార్లమెంటరీ వ్యవహారాల శాఖ గురించి వివరించినప్పుడు ఈ విషయం ప్రస్తావనకువచ్చింది.

1974-75 లో ఇండియాకు 552 కోట్ల రూపాయల మేరకు విదేశ సహాయం లభించగలదని క్రితంటి ప్రణాళికలో సమర్పించిన బడ్జెట్టులో మారించారు. అయితే, ఇటీవల నాంపల్లిలోని సహకారం మొత్తం 50 కోట్ల రూపాయల మేరకు మాత్రమేనని తగ్గించవచ్చునని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 1— ఉక్కు కేటాయింపుతరలో కొత్త విధానాన్ని ప్రభుత్వం త్వరలో కొద్ది వారాలలో ప్రకటించగలదని ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు లోకసభలో చెప్పారు.

ఇనుము, ఉక్కు, పీమెంటు వంటి కీలకమైన వస్తువుల పరిధిలో ఆకాశహర్మ్యాలు, పెద్ద పెద్ద వివిధ నిర్మాణ పనులకు నిర్బంధం వుండాలన్న శ్రీ వాజపేయి మాదనలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ మాలవీయ ఈవిధంగా చెప్పారు.

వచ్చే కొద్ది వారాలలో, ఉక్కు పరిధిలోని కేటాయింపులో ప్రభుత్వం సరికొత్త విధానాన్ని ప్రకటిస్తుందని ఆయన చెప్పారు.

కొత్త ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన యోచనలేదు

కొత్తగా ఉక్కు కర్మాగారాలు స్థాపించే విషయమై శ్రీ ఎ. కాశీనాథ్‌కు సమాధానం చెబుతూ, ఇప్పటికే పెద్ద ఉక్కుకర్మాగారాలు నిర్మాణంలో వున్నాయని, "ఇంకా బడుపు తరతరాలు ఎత్తుకోలేదనలేదని" శ్రీ మాలవీయ అన్నారు.

ఇనుము తుక్కు కొరత, విద్యుత్ కొరత దేశంలో ఫ్యాక్టరీ బరువు తక్కువగా ఉత్పత్తి కావడం దృష్ట్యా మరొక్క చిన్న ఉక్కు కర్మాగారాలు నెలకొల్పే యోచన కూడా లేదని ఆయన చెప్పారు.

ప్రయివేటు రంగంలోని కర్మాగారాలకు ఉక్కు ఉత్పత్తికి విస్తరణకు అనుమతి చేసే విషయమై ఆయన చెబుతూ, ప్రయివేటు రంగం కంటే కొంచెం ఎక్కువ ఇనుము ప్రస్తుత ఉత్పాదక శక్తిపై చెడిపోలేకపోయిందని పేర్కొన్నారు.

పీలి అహారిటీ కమిషన్ చెప్పినట్లు, ఇప్పుడు దాదాపు దగ్గరగా ఉంటుందని, ప్రభుత్వం ఆ సంస్థ నివేదికను తీసుకుని వున్నదని శ్రీ మాలవీయ అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీలపై పార్లమెంటరీ సంఘం సిఫార్సులను అమలుపరచడాన్ని ఆయన తప్పుబట్టారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం కార్మికుల సహకారంవల్ల ఇప్పుడు ఉక్కుగా నిలిచేస్తున్నదని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 1— కాశ్మీర్ ప్రతిపత్తిపై మీరా అభిప్రాయం. శ్రీ జి. పార్థసారథి మధ్య ఉర్దూలో నిన్న రెండు దఫాలు కొట్టాగాయి.

కరవు ప్రాంతాలలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు

అయిదవ ప్రణాళికలో చేపట్టడానికిగాను జిల్లా అధికారులకు హైదరాబాద్‌లో శిక్షణప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— దేశవ్యాప్తంగా తరచుగా కరవు కాటకాలకు గురి అయ్యే 72 జిల్లాలలో అయిదవ ప్రణాళికాకాలంలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికిగాను, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులకు నేడు కొండాపూర్ శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. పి. మౌర్య ఎడిక్కడ ప్రారంభోత్సవం జరిగింది.

రాజేంద్రనగర్‌లోని పామాజీకాలనీ వృద్ధి జాతీయ సంస్థ ఆధ్వర్యాన జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో మన రాష్ట్రంలో సహా 13 రాష్ట్రాలకు చెందిన కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొంటున్నారు.

ఈ సదస్సు క్రింద ఒక జిల్లాలో 75 శాతం ప్రాంతం కరవుకు గురయ్యే ప్రాంతాలకు మూడుకోట్లు, 50 శాతం పైగా కరవుకు గురయ్యే ప్రాంతాలకు 2.5 కోటు. అంతకు తక్కువ వున్న ప్రాంతాలకి రెండు కోట్ల రూపాయలు ప్రతి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రణాళికా నిధి నుంచి అంతే మొత్తాన్ని కేటాయించవలసి వుంటుంది.

దేశవ్యాప్తంగా అయిదవ ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి 300 కోటు కేటాయించింది.

ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కరవుకు గురయ్యే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు ఈ పథకం క్రింద చేరివున్నాయి.

నీటి వాడుదల వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవడం, భూసార పరిరక్షణ తక్కువ వ్యవసాయక పద్ధతిలో మార్పులు, పశుసంపదాభివృద్ధి, వ్యవసాయ కూలీలు, చిన్నతరహా పరిశ్రమలు రైతులకు అభివృద్ధిపరుచడం మొదలైన అంశాలపై శిక్షణ ఇస్తారు.

శ్రీ మౌర్య శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవంచేస్తూ, మొత్తం భూభాగంలో 35 శాతం మాత్రమే అడవులు వున్నాయని, అడవుల పెంపకానికి కూడా ప్రాధాన్యత ఇవ్వవలసి వుంటుందని అన్నారు.

కొలత పంస్థ డిప్ మహ్మద్ జహీర్ స్వాగతం చెప్పారు. శిక్షణ శిబిరం డైరక్టరు డాక్టరు ఎన్. కె. జె. పాల్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనడానికి ఆంధ్రదేశానికి చెందిన గ్రామీణాభివృద్ధి అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టరు అబ్దుల్ మజీద్ ప్రత్యేకంగా విచ్చారు.

అప్రోప్రియేషన్ బిల్లులు రెంటి ఆమోదం

అసెంబ్లీచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— రాష్ట్ర శాసన సభ నేడు సవరణలతోనే రెండు బిల్లులను తరువాత ఆంధ్రప్రదేశ్ అప్రోప్రియేషన్ బిల్లులను (జి 6 నెంబరు—1974) ఆమోదించింది.

బిల్లులపై చర్చకు విద్యుత్ శక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్ సమాధానం చెబుతూ, ఏ రంగంలోనైనా, ఏ సంస్థలో పెట్టినా ఎడు శాతానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుంటుంది. యంత్రాలన్నిటి అందుకు సిద్ధంగా వుంటుందని పక్షపాతానికి హామీ ఇచ్చారు. అయితే, వచ్చేనెలలో వర్షాలు పడితే ఎలా? మొదలు కావచ్చున్న అరాలాన్ని ఆయన వ్యక్తంచేశారు. తర్వ సందర్భంలో సభ్యులు చేసిన విలువ ఆ సలహాలను, సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

తర్వలో పాల్గొంటూ సభ్యులు సమస్యలు, పోలీసు శాఖ పని విధానాన్ని విమర్శించారు. రాష్ట్రంలో పేరు పెరుగు అల్లర్లు అదుపులో పడ్డకంటేగాడు. పరిస్థితి మరింత క్షీణించవచ్చునని ఆందోళనను వెలిబుచ్చి, తక్షణం దర్యాప్తు జరిపించి నేరస్థులను శిక్షించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని. ప్రభుత్వం మౌనంగా ప్రేక్షకుడివలె వున్నదని వారు ఆరోపించారు.

తర్వలో పాల్గొన్నవారిలో శ్రీయుతులు బదిం యెల్లారెడ్డి (కమూ.) వసంత రావు ఈశ్వరరావు (కాం.), దీక్షిత్ ఎర్రబాబు నాయుడు, శ్రీమతి పద్మజారెడ్డి, శ్రీ కె. నరసింహ (కాం.), కె. రంగారావు (పి. ఎస్.), ఎ. శ్రీనివాసులు రెడ్డి (ఎస్. డి. ఎస్.), శ్రీ పి. వి. కె. రావు (ఇండి.), సయిద్ హసన్ (జనతా), రజబ్ అలీ, శ్రీ వంకా వెంకటనారాయణ (కమ్యూనిస్టు), శ్రీ పి. జగన్నాథరెడ్డి (పి. ఎస్.) వున్నారు.

తర్వ అనంతరం సభ్యులు బిల్లులను ఒకదాని తరువాత ఒకదానిని ఆమోదించారు. తరువాత సభను ఆగస్టు ఆరుదవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు వాయిదా వేశారు.

కాగితం వాడకంపై అదుపుకు కేంద్రం ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఆగస్టు 1— సామాన్యంగా అందరు ముద్రణకు వాడే తెల్లకాగితాల ఉత్పత్తిని క్రమబద్ధం చేయడానికి, అంతగా అవసరంలేని సందర్భాలలో కాగితాన్ని ఉపయోగించకుండా అదుపుచేయడానికి కేంద్ర ప్రభుత్వం నేడు రెండు ఉత్తర్వులు జారీ చేస్తున్నది.

పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ఈ విషయం వెల్లడించారు. జిల్లాపరిషత్ వస్తువుల శుద్ధం క్రింద రెండు ఉత్తర్వులు జారీ కాగలవని అన్నారు.

ఎడాదికి రెండు లక్షల టన్నులు అదనంగా ఉత్పత్తి చేయడానికి, విద్యారంగానికి తగినంత కాగితం సప్లయి చేయడానికి పరిశ్రమలు అంగీకరించాయని. అయితే మాటను నిలబెట్టుకోలేకపోయినవని కేంద్ర మంత్రి విమర్శించారు.

ఉన్న 2 వేల 750 రూపాయల నిర్ణీత ధరకు విక్రయించడానికి పరిశ్రమల మేనేజ్ మెంట్స్ అంగీకరించినవని. అయితే బజారులో తెల్లకాగితం బ్లాక్‌లో అమ్మడం జరుగుతున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

ఇంతవరకు రాష్ట్రాల అవసరాలకై 30 వేల టన్నుల కాగితం కేటాయించడం జరిగిందని. ఇంకా కోటా పెంచగలమని ఆయన హామీఇచ్చారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, న్యూస్‌ప్రింటు ఉత్పత్తికి సంతధార ఫ్యాక్టరీలో మిగిలే చెరకు పిప్పిని ముడిసరుకుగా ఉపయోగించాలన్న ప్రతిపాదనను తరచుకరించారు.

ఈ పిప్పిని సంతధార ఫ్యాక్టరీలో ఇంధనంగా ఉపయోగించడం జరుగుతున్నదని, ప్రత్యామ్నాయ ఇంధనం కనుగొనే వరకు న్యూస్‌ప్రింట్ ఉత్పత్తికి ముడి సరుకుగా మార్చడం వాంఛనీయంకాదని అన్నారు.

ఇండియాలో యుద్ధ నౌకల నిర్మాణం

బ్రిటిష్, ఫ్రెంచి సంస్థలతో సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 1— ఇండియాలో కొర్వెట్టి తరహా యుద్ధ నౌకల నిర్మాణానికి బ్రిటిష్, ఫ్రెంచి నౌకా నిర్మాణ సంస్థలతో సంప్రతింపులు జరుపుతున్నట్లు నేడు లోకసభలో రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలిపారు.

సాంకేతిక, ఇతర సహకారం గురించి దేశానికి చెందిన గ్రామీణాభివృద్ధి అకాడమీ విదేశ సంస్థలతో ఇండియా సంప్రతింపులు జరుపుతున్నది.

ధరల స్థిరీకరణకు తోడ్పడని బడ్జెట్

న్యూఢిల్లీ, ఆగస్టు 1— సామాన్య ప్రజానీకం ఉపయోగించే వస్తువుల ధరలపై ప్రత్యక్ష ప్రభావం పుండనప్పటికీ కొత్త పన్నుల ప్రతిపాదనలవల్ల సామాన్యుడు నిరాశ చెందాడు.

వివిధ రకాల వస్తువులపై పన్నులు పెంచడం పరిశీలించగా సాధారణంగా ధరలు పెరుగుతాయని సామాన్యంగా భావిస్తున్నారు.

ప్రజల ఇబ్బందులను తొలగించడానికి, ప్రవ్యోల్బణం అరికట్టడానికి రెండవ ఆర్థిక బిల్లులో నిర్దిష్టచర్యలు ఏవీ సూచించలేదని ఎక్కువమంది ప్రజలు భావిస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఒక గుమస్తా, ఆర్థికంగా పేద, మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే కష్టపరిస్థితిలో వున్నారని అన్నాడు. "ఆర్థిక మంత్రి తన ఇంటిని తక్కువపెట్టుకునేందుకు ప్రయత్నించేనూ, మా గడెలను మరింత తల్లకిందులుచేశాడు. కొన్ని సంవత్సరాలుగా అలవాటుపడిన కొన్ని వస్తువులు లేకుండా గడపడం మినహా మరో మార్గం లేదు" అని ఆ గుమస్తా చెప్పాడు.

ప్రతిపాదనా మూలపన్నులపై పన్ను పెంచినదానిపై వ్యాఖ్యానిస్తూ ఒక గృహిణి, కిరాణాంతరత అమలుకు ఇవి మార్గంకాదు అని అన్నారు. "తన ఆర్థిక పరిస్థితికి ప్రత్యామార్గంగా పెట్టుకోడానికి గుప్పెడంత తలలూపిని ఆర్థికమంత్రి ప్రభుత్వం ఎందుకు తర్కణం తీసుకోదు" అని ఆమె ప్రశ్నించారు. చౌకరకం సిగరెట్ల మారక ప్రత్యామ్నాయం లేదని పలువురు సిగరెట్లు కాల్చేవారు వ్యాఖ్యానించారు. "ఉపసంహరంకోసం చేయుగలిగింది ఏమీలేదని భావిస్తున్నాను" అని ఒకరు అన్నారు.

భవన నిర్మాణ కంట్రాక్టర్ సంఘ అధ్యక్షుడు శ్రీ హజారీలాల్ మాట్లాడుతూ సిమెంటు, ఉక్కుపై పన్నుల పెంచడంవల్ల, గృహ నిర్మాణ పరిశ్రమకు మరిన్ని ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రస్తుతం తీసుకొన్న కంట్రాక్టులలోని ఇప్పటికే కంట్రాక్టులు నష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు.

"ఈ పన్నుల పెంపు మమ్మల్ని ఈ వృత్తిలోనుంచి బయటకు నెట్టివేస్తుంది. కాంట్రాక్టు పనులు మానుకుంటాని ఉక్కు, సిమెంటు ధరలు పెరిగిపోయాయని ఆయన అన్నారు.

శ్రీ స్వర్ణసింగ్‌పై హక్కుల తీర్మానం

స్పీకర్‌చే తిరిగి త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 1— విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌పై హక్కుల తీర్మానం ప్రవేశపెట్టాలన్న సి. పి. ఎం. నేడు మరొకసారి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ నేడు తిరిగి త్రోసివేశారు. ఆయన ఇదివరకు వారం కూడా ఇదే విధమైన ప్రతిపాదనను త్రోసివేశారు.

ఆర్థిక మంత్రి ఇచ్చిన జవాబు సమర్థించిన బడ్జెట్టులో పన్ను ప్రతిపాదనలు. బడ్జెట్ ప్రతిపాదనలను శ్రీ స్వర్ణసింగ్ ముందుగానే బయటకు తెలియజేశారనడానికి దాటు నేని మార్కిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బసు అన్నారు.

ఈ విషయంపై ఇప్పటికే రూలింగ్ ఇచ్చినందువల్ల సభ్యుని కోర్కెను స్పీకరు తిరస్కరించారు.

అయితే హోంమంత్రిపై శ్రీ చిదు లిమాయి తెచ్చిన హక్కుల తీర్మానంపై శ్రీ ధిల్లాన్ తన నిర్ణయాన్ని వాయిదా వేశారు.

స్టాంప్ డ్యూటీ నుంచి రైతులకు మినహాయింపు

అయిదు ఎకరాల మాగాణి, పదెకరాల మెట్ట భూములకు వర్తింపు: ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— వివాహాలు, వాణిజ్య వ్యాపారులకు ముఖ్యం నిమిత్తం తమ భూములను తనఖా పెట్టే సమయంలో అయిదు ఎకరాలు మాగాణి, పది ఎకరాలు మెట్ట వున్న రైతులకు స్టాంప్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

రాష్ట్ర శాసనసభలో శ్రీ ఎం. నాగిరెడ్డి, తదితరులు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి నేడు ఈ ప్రకటన చేశారు.

శ్రీ వి. శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానంగా ఎరువుల సంస్థలలో అక్రమాలు జరుగుతున్నందున రేవల్లి పంచాయతీ సమితికి చెందిన ఇద్దరు అధికారులను బదిలీచేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. అయితే, లేబర్ వెల్ఫేర్ సమితి సభ్యులు పుండడానికి ఆయన నిరాకరించారు.

అసలు భూములు లేని కొందరికి ఎరువులు సంపజీ జరిగినట్లు సమితి సభ్యులు మించిన అనధికార సంఘం తన దర్యాప్తులో నిర్ణయించింది. సమితి పర్యవేక్షణ సమావేశం ఇంకా ఆ వివేదికను పరిశీలించవలసివున్నది.

అంతేకాక, కాథవరమైన దర్యాప్తుకూడా జరుగుతున్నదని. అది ఇంకా పూర్తికాలేదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

కృష్ణా జలాలపై తీర్పు

కృష్ణా జలాలపై ట్రిబ్యునల్ చేసిన సంపజీ ప్రభుత్వం గత అభిప్రాయాలను కేంద్రానికి సంపందిని శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు. అయితే, ట్రిబ్యునల్ నివేదిక ప్రతిని సభముందు వుంచడానికి ఆయన నిరాకరించారు.

1974 ఆగస్టు 2 శుక్రవారం	1974 ఆగస్టు 3 శనివారం
శ్రీ ఆనంది నామ సంవత్సర శ్రావణ శు॥ తదియ ఉ॥ 5.57 ఉత్తరాషాఢ రా॥ 7.03 వర్జ్యం రా॥ 1.46 మంది 3.16 వరకు	శ్రీ ఆనంది నామ సంవత్సర శ్రావణ శు॥ పూర్ణిమ ఉ॥ 7.55 శ్రావణం రా॥ 9.42 వర్జ్యం రా॥ 2.03 మంది 3.54 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

మరింత భారం

ఇన్‌ఫ్లేషన్‌ను నిరోధించడానికే కొత్త పన్నులను విధించవలసి వస్తున్నట్టు ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ పేర్కొన్నారు. బుధవారంనాడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ బడ్జెట్ ఇందుకు ఎంతవరకు తోడ్పడగలదో తెలియదుగాని, ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై మరింత భారాన్ని మాత్రం మోపుతున్నది.

ఈ ఏడాది బడ్జెట్ లోటును 126 కోట్ల రూపాయలుగా మొదట అంచనా వేశారు. దీన్ని ఇంతకు మించి పెరగనివ్వరాదని ప్రభుత్వం తన దృఢ సంకల్పాన్ని ఎలుగెత్తి ప్రకటించింది. కాని, ఈసరికే అది పెరిగింది. సుమారు 600 కోట్ల మేరకు బడ్జెట్ లోటు పెరిగిందని ఒక అంచనా. ఇంత అని ఖచ్చితంగా శ్రీ చవాన్ చెప్పలేదుగాని, మొత్తంపై లోటు చాలా పెరిగినట్టుగా ఆయన తన బడ్జెట్ ప్రసంగంలో అంగీకరించారు.

ఇదివరలో ఈ బడ్జెట్ లోటును భర్తీ చేయడానికి డెఫిసిట్ ఫైనాన్సింగ్ పద్ధతులను యథేచ్ఛగా అవలంబించేవారు. కాని, ఈ సారి వాటిని సాధ్యమైన మేరకు విడనాడదలచినందున, రెండవ సారిగా సప్లిమెంటరీ బడ్జెట్‌ద్వారా లోటును భర్తీ చేయడానికి ప్రభుత్వం యత్నిస్తున్నది.

ఒక పూర్తి సంవత్సరంలో మొత్తం 232 కోట్ల రూపాయల మేరకు పన్నులను హెచ్చిస్తున్నట్టు శ్రీ చవాన్ వెల్లడించారు. ఈ ఏడాదిలో మిగిలిన కాలానికి ఈ పన్నుల వల్ల 136 కోట్ల రూపాయల అదనపు ఆదాయం లభిస్తుంది. మొదటి బడ్జెట్‌లోని వాటితో కలిపి ఈ ఏడాది 443 కోట్ల మేరకు కొత్త పన్నులను విధించినట్టు అవుతున్నది.

సామాన్యుడు వినియోగించే నిత్య జీవితావసర వస్తువులపై కొత్తగా పన్నులు విధించడం లేదని శ్రీ చవాన్ చెప్పారు. ఇది నిజమే. ఇందుకు సంతోషించవలసిందే. కాని, పై వర్గాలవారి వ్యయాన్ని అదుపు చేయడానికి పన్నులు విధిస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రకటించని, ఇంతకుముందు పన్నులు పడని లాభాలపై పన్నులు విధిస్తున్నట్టు కూడా ఆయన చెప్పుకున్నారు. కాని, ఇది కొత్త బడ్జెట్‌లో ఎక్కడా కనిపించడం లేదు. బ్యాంకుల ఋణాల వడ్డీపై కొత్తగా పన్ను విధించినమాట నిజమే కాని, ఇది ప్రకటించని ఆదాయం కాదు. ఇందువల్ల ప్రభుత్వానికి 60 కోట్ల వరకు ఆదాయం లభించనున్నది. కాని, ఈ చర్య వల్ల వడ్డీరేటు మరింతగా పెరిగి అక్రమ వ్యాపారం చేసేవారి పైనే కాక, చట్టబద్ధమైన వ్యాపారం చేసేవారిపై కూడా అదనపు భారం పడబోతున్నది.

మొత్తం పద్నాలుగు వస్తువులపై 147 కోట్ల మేరకు ఎక్సయిజ్ పన్నులు విధించనున్నట్టు శ్రీ చవాన్ ప్రకటించారు. వీటిలో సిమెంటు పైప్లు, సిగరెట్లు, ఉక్కు, ఇనుము వస్తువులు, రాగి, జింక్ పేపర్, ప్లాస్టిక్స్ వంటివి వున్నాయి. ఈ వస్తువులపై పన్నుల వల్ల ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. ఆ యా వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థపైనే భారం మోపుతుంది. మొత్తంపై అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు దారి తీస్తుంది

1974–75 లో ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడానికి, అదనపు వసూలను నేకరించడానికి, లోటును పెరగకుండా చేయడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవని శ్రీ చవాన్ స్వయంగా అంగీకరించారు. ఇది ప్రభుత్వపు నిస్సహాయతను ఒప్పుకొనడమే కాని ఇందుకు శిక్షను ప్రజాసామాన్యం భరించవలసి రావడమే బాధాకరం న్యాయంగా ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావలసిన అపార ధనం బ్లాక్ మనీగా మారిపోతున్నది. అక్రమ లాభాల రూపంలో వేలాది కోట్ల రూపాయల ధనం బ్లాక్ మనీగా చెలామణీ అవుతున్నది. దీన్ని అరికట్టకుండా ద్రవ్యోల్బణ నిరోధానికి ధరల స్థిరీకరణకు గైకొనే చర్యలన్నీ కన్నీటి తుడుపుగానే మిగిలిపోక తప్పదు.

దృష్టి భేదం

ఒకే వస్తువును అందరు ఒకే విధంగా చూడరు. దృష్టి భేదంవల్ల ఒకే వస్తువు భిన్న రూపాలలో, ఆకృతులలో కనిపిస్తుంది.

కొందరి దృష్టిలో శ్రీ కందుకూరి వీరేశలింగం "బ్రిటిష్‌వారి తొత్తు." ఆయన బ్రిటిష్‌వారు ఇచ్చిన రావుబహదూర్ బిరుదాన్ని స్వీకరించాడు కనుక, ఆయనను మనం గౌరవించనక్కర లేదు.

నిజమే. బ్రిటిష్ దొరతనానికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్యోద్యమంలో వీరేశలింగంగారు పాల్గొనలేదు అందువల్ల కొందరికి ఆయన బ్రిటిష్ తొత్తుగానే కనిపిస్తాడు. కాని, సాంఘికోద్యమాల దృష్టినుంచి చూస్తే ఆయన మహాసంస్కర్త. తన సమకాలిక సమాజం కంటె ఎంతో ముందుకు చూడగలిగిన ద్రష్ట. సవ్యాంధ్ర సాహిత్య స్రష్ట. కాని, కొందరు ఈ రెండవ దృష్టినుంచి కాక, మొదటి దానినుంచి మాత్రమే చూడగోరితే వారి అజ్ఞానానికి జాలిపడడం కంటె చేయగలిగింది లేదు.

వీరి దృష్టినుంచి శ్రీ గురజాడ అప్పారావు సయితం బ్రిటిష్ తొత్తుగానే కనబడవచ్చు. ఇంగ్లీషు చదువువల్ల దేశానికి కలిగిన మేలును ఆయన ప్రశంసించాడు. ఆయన సయితం స్వాతంత్ర్యోద్యమాలకు దూరంగానే వున్నాడు. కాని, మరొక దృష్టినుంచి చూస్తే ఆయన సంఘ సంస్కర్త భాషా సంస్కర్త. అభ్యుదయవాది అయిన మహాకవయిత. ఏ మహావ్యక్తిని ఏ దృష్టి నుంచి చూడవలెనన్నది చూడగోరేవారి సంస్కారాన్ని బట్టి వుంటుంది.

ఈ ప్రబుద్ధుల దృష్టినుంచి చూస్తే టాల్‌స్టాయ్, డాస్టోయెవ్‌స్కీ అభివృద్ధి నిరోధకులుగా కనబడవచ్చు. కాని, సాహిత్యదృష్టితో చూస్తే వారు ఉత్తమోత్తమ సాహిత్య స్రష్టలు అలాగే షేక్‌స్పియర్ వీరిదృష్టికి అప్పుడే తలయెత్తుతున్న "బూర్జువాజీ" తొత్తుగానో, లేక పతనోన్ముఖమైన ఫ్యూడలిజం తొత్తుగానో తోచవచ్చు. అన్యుల దృష్టికి మాత్రం అతడు మానవ హృదయపు లోతులు తరచి చూచిన మహాకవి

శ్రీ వీరేశలింగం వ్యక్తిత్వానికి మసిపూయగోరుతున్న ఈ ప్రబుద్ధులు మాత్రం అందరి దృష్టికి ఒకే తీరున గోచరిస్తారా? తమ దృష్టికి తాము మహా మేధావులుగానే కనబడవచ్చు. అన్యులకు మాత్రం వారు షేక్‌స్పియర్ నాటకాలలో వచ్చే విదూషక పాత్రలను జ్ఞాపకం చేయక మానరు.

160 కోట్ల మేరకు ద్రవ్యం చలామణీపై రిజర్వు బ్యాంకి అదుపు

కొచ్చాయి. ఆగస్టు 1— జులై 26వ తేదీ నాటికి అంతకుముందు వారంలో 160 కోట్ల రూపాయల విలువగల కరెన్సీ నోటులను రిజర్వు బ్యాంకి అదుపుచేసింది.

ఆరు వారాలలో మొత్తం 400 కోట్ల రూపాయల కరెన్సీని అదుపుచేసింది. జూన్ 14 వ తేదీ నాటికి అంతకు వారంలో ఎన్నడూ లేనంతగా 661 కోట్ల రూపాయల ద్రవ్యం చెలామణిలో వుండగా 6207 కోట్లకు అదుపుచేసింది.

కలకత్తా, ఆగస్టు 1— విద్యా విషయకంగా ఉత్తర గ్రామీణాంధ్రలో రెండు వేల ఎక్స్‌రే ఫిల్మింగ్ ఇక్కడి జిల్లాపరిషత్ సర్కార్ విద్యాశాఖలో, ఆసుపత్రులనుంచి దొంగిలించారు. అక్కడి జిల్లాలో కొందరు ఉద్యోగులకు దీనితో సంబంధమున్నట్టు అనుమానిస్తున్నారు.

నేటి విద్యావిధానంలో రావలసిన ముఖ్యమైన మార్పులు

చదువుకుతగ్గ ఉద్యోగం: ఉద్యోగానికి తగిన చదువు

విద్యార్థి అంటే విద్యను అర్థించేవాడే అర్థాన్ని ప్రస్తుత సమాజంలో తొలివిరాజు, విద్యార్థి అంటే ముందు నుండుకాబోయే ఉద్యోగి అనే నిర్వచనం యిచ్చుకోవడం మంచిది. ప్రస్తుతం విద్యార్థులలో నూటికి 99.9 మంది ఉద్యోగాలనిమిత్తమే చదువుకుంటున్నారుకాని విజ్ఞానానికు కాదు. అయితే, చదివిన చదువువల్ల విజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నారనడంలో సందేహం లేదు. కాని, ఉద్యోగాలను సంపాదించుకోవడంలోను ఉద్యోగ నిర్వహణలోను ప్రస్తుత విద్యావిధానం ఎంతవరకు దోహదం చేస్తున్నది? అనేది ఆలోచించవలసిన విషయం. అన్నిరకాల ఉద్యోగాలకు అందరు పనిచేయగలిగే విద్యావిధానం ఇప్పుడు వున్నది. ఒక్క ప్రొఫెషనల్ కోర్సులు, మెడిసిన్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, లా, పౌర్ణమీలు తప్ప) ఏ డిగ్రీ పాసయినా అనే నిబంధనవలన కొన్ని ఉద్యోగాలకు డిగ్రీలు సంపాదించిన అందరు దరఖాస్తులు పంపుకోవడం, పరీక్షలు వ్రాయడం, ఇంటర్వ్యూలకు వెళ్ళడం, పోస్టు అవడం, కాకపోవడం జరుగుతున్నది.

ఒక బ్యాంకి తమకు కావలసిన గుమాస్తా ఉద్యోగాలకు "ఏ గుర్తింపుకలిగిన యూనివర్సిటీ నుంచి అయినా డిగ్రీ చాలు" అన్న నిబంధనను విధించింది అనుకుందాం. అప్పుడు బి.ఎ., బి.ఎస్.సి., బి.కాం., వకీలుగ్రాడులు అందరూ తమ దరఖాస్తులను పంపుకుంటారు. వీరిలో ఒకవేళ ఉద్యోగానికి కొందరు పోటీ అయితే వారిలో ఎంతమంది బ్యాంకింగ్ విషయం తెలుసో, ఎంతమంది బ్యాంకింగ్ తమ డిగ్రీ చదువులో చదువుకున్నారో వారు తన్ను మించాడు ఎంతవరకు తమ విధి నిర్వహణ సక్రమంగా చేయగలరు? అనేది ఆలోచించవలసిన విషయం. మూడేళ్ళ బి.ఎ. డిగ్రీకోర్సు, మెట్రిక్యులేషన్, ఆర్థశాస్త్రం, రాజకీయ శాస్త్రంతో పరిశీలిస్తే, ఇంగ్లీషు తెలుగు, హిందీతో ఉత్తీర్ణులు కావచ్చు. అదేవిధంగా బి.ఎస్.సి కోర్సులో లెక్కలతో, జంతుశాస్త్రంతో, వ్యవసాయశాస్త్రంతో, భౌతిక, రసాయనిక శాస్త్రాలతో, మూర్ఖశాస్త్రంతో ఉత్తీర్ణులు కావచ్చు. వీరందరు బ్యాంకింగ్‌లో చదివిన బి.కాం., వారితోపాటు బ్యాంకులలో గుమాస్తాల భర్తీకు దరఖాస్తులు పంపులో వచ్చు. కాని, వీరు మూడేళ్ళుగా చదివిన డిగ్రీ కోర్సులలో పాఠ్యాంశాలు ఆకళింపు చేసుకున్నవు పక్షక్షణం ఎంతవరకు వారి విధి నిర్వహణలో తోడ్పడుతుంది?

అయితే, శిక్షణ ద్వారా అందరిని తమకు తగ్గట్టుగా తయారుచేసుకోవచ్చుగదా? అని ప్రశ్నించవచ్చు. అటువంటప్పుడు కొద్దిగానైనా బ్యాంకింగ్‌ను గురించి తెలిసిన బి.కాం గ్రాడ్యుయేటుకు శిక్షణ ఇచ్చి అతనికి మరింతగా తాను చదువుకొన్న చదువు మీద అధికారం సంపాదించుకొనేటట్లు చేసి బ్యాంకి ఉద్యోగిగా తయారుచేయడం మంచిదనే తోస్తుంది. ఒక వస్తు కాను ఎం.ఎస్.సి (జియాలజీ) అకౌంట్సు ఆఫీసర్ పిలుపుచేసుకొని, తమ కొరకు సంపాదించుకున్న బి.కాం., ఎం.కాం వ్యక్తులను తరిపివద్వారాలపే హోప్యాప్రదం కాక ఎవుతుంది?

అందుకే మన విద్యావిధానం మారుచెందాలి. మన పాఠశాలలు విద్యాలయాలు గుమాస్తాలను తయారుచేసే కార్ఖానాలుగా మారిపోకూడదు మన కళాశాలలు

శ్రీ

ఎమ్. వి. ఎస్. రామారావు

లలో ఉపాధికల్పించే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి. అంటే ఒక నిర్దిష్టమైన నిత్యప్రణాళికతో ఒక డిగ్రీ చదువుకున్న వ్యక్తి కాను చదివింది ఉద్యోగానికి ఉపయోగపడేలా ఉద్యోగంలో నే ప్రవేశించగలగాలి. ఒక్కొక్క విద్యార్థి తనకు ఎందులో ఇష్టం వుందో, ఏ పనిపై అతడు మనఃపూర్వకంగా తదుపరుడగు కాదో అర్థికంగా తదుపరుడగుదో, ఆ చదువులోనే అతడిని ప్రవేశింపచేయాలి.

అంటే ప్రస్తుత విద్యావిధానంలో రెండేళ్ళ ఇంటర్మీడియెట్ కోర్సు వుంటే, క్రమంగా భవిష్యత్తులో లభించగల ఉద్యోగ అవకాశాలు యోచించి తగినంత మందికి తగినట్టి విభిన్నమైన కోర్సులలో ప్రవేశించేటట్లు ఇంటర్మీడియెట్ విధానమును, ఆ తర్వాత డిగ్రీకోర్సు విధానమును మార్చివేయాలి.

అయితే, ఇప్పుడు మరొక ప్రశ్న ఉత్పన్నం కావచ్చు. అందరు విద్యార్థులు తాము ఆశపడు కావాలు. ఇంజనీరింగ్ కావాలని అభివృద్ధి అవకాశాలు. హెచ్చు జీతాలు యివ్వగలిగిన ఉద్యోగాలు, క్రమ తక్కువగావున్న ఉద్యోగాలని కోరుకుంటారు గదా?

అటువంటప్పుడు ఎలా?

అయితే డాక్టరు కోర్సు చదివి డాక్టరు కావాలంటే, ఇంటర్మీడియట్ ఏ స్థాయి సంవత్సరాలు చదువుతుంది. మొట్టమొదట ఆ చదువుకు అతడు పనికిరాలేడో లేదో ప్రవేశ పరీక్షలద్వారా నిర్ణయించాలి. ఆ తర్వాత ఆటంకంగా అయిదు ఏడున్నర సంవత్సరాలు తటుకోవలసిరావచ్చు. అలాగే ఇంజనీరింగ్ చదువగలరా? అనిఆలోచించాలి. తర్వాత ఏడున్నర సంవత్సరాలు ఎక్కడా తప్పిపోకుండా చదువుకు నెట్టుకొని రాగలడా? అని నిర్ణయించాలి.

అంటేగాని, 10వ తరగతిలో 80 శాతం సంపాదించుకున్నవారు, చదువుమీద ఆసక్తిలేని, అర్థికంగా స్తోమతలేని, చదువులో అభివృద్ధి సాధించలేని విద్యార్థికి ఇంటర్మీడియట్ సైన్సు గ్రూపులో సీటు ఇవ్వడం తగదు.

ఒక ప్రశ్న—ఇంటర్మీడియట్ ప్రవేశపెట్టినప్పటినుంచి ఎంతమంది ఇంటర్మీడియట్‌కు బయాలజీ సీటు తీసుకొని మెడిసిన్‌లో చేరారు? ఎంతమంది లెక్కలు, ఫిజిక్సు గ్రూపు తీసుకొని ఇంజనీరింగులో చేరారు?

పదిశాతం మించదు. మిగతా 90 మంది అటు బి.ఎస్.సి లోను, బి.కామ్‌లోను. ఏదో రకంగా బి.ఎ. లోనో, చేరినవారే అంటే వీరందరు ఇంటర్ పిలకడిగా చదివి మంచి మార్కులు తెచ్చుకోలేక, మెడిసిన్, ఇంజనీరింగులలో చేరలేకపోయిన వారన్న అర్థమిగా!

అయితే, ఈ 90 మందిలో ఇద్దరు లేకముగ్గురు అర్థిక కారణాలవల్ల చదవలేకపోయి వుండవచ్చు. అట్టి వారికి ప్రభుత్వం అర్థికంగా సహాయం చేయడం అత్యవసరం. మిగతా 80 మంది విద్యార్థులకు అవసరంగా ఉన్న పెంచు వారవుతారు

కాబట్టి ఇంటర్మీడియట్‌లో చేరేవ్యక్తే ప్రవేశపరీక్షలు వీరించాలి. తర్వాత మళ్ళీ ప్రొఫెషనల్ కోర్సులలో చేరేముందు కూడా ప్రవేశపరీక్షలు జరిగేటట్టు చూడాలి.

"ఉద్యోగానికి తగిన చదువు" అనే ప్రతిపాదన సరిగ్గా అంటే విశ్వవిద్యాలయ విద్యావిధానంలోని ప్రాథమిక తరగతులు మంచి అమలు జరగాలి.

రాయలసీమకు హోమియో కళాశాల తరలింపు సమస్య

వచ్చే సంవత్సరానికి వాయిదా వేసినట్టు మంత్రి వెల్లడి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— హైదరాబాద్‌నుంచి ఒక హోమియోపతి కళాశాలను రాయలసీమకు మార్చే ప్రతిపాదనను వచ్చే సంవత్సరంవరకూ వాయిదావేసినట్టు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు నేడు శాసనసభలో పేర్కొన్నారు.

శ్రీ కె. రంగారావు అడిగిన వివరణపై ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ శ్రీ రాజమల్లు, రాయలసీమ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ శ్రీ కె.వి. నరసన్న తమ ప్రాంతంలో ఒక్క హోమియో కళాశాల కూడా లేనందున నగరంలోని రెండు హోమియో కళాశాలలో ఒకదానిని కర్నూలుకు మార్చాలని కోరారని చెప్పారు.

దామోదరం సంజీవయ్య సౌజన్యనిధి పేరుతో పేరరించిన 50 వేల రూపాయలు హోమియో కళాశాలకు తరలించడం జరుగుతుందని శ్రీ నరసన్న మాచిందారని మంత్రి తెలియచేశారు.

నగరంలోని పొట్టి శ్రీరాములు హోమియో కళాశాలను కర్నూలుకు మార్చాలన్న అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని. అయితే తెలంగాణానుంచి వచ్చిన విజ్ఞప్తులు దృష్ట్యా ఈ విషయంలో ఏమీ నిర్ణయం గైకొనకుండా వచ్చే సంవత్సరానికి వాయిదావేయడం జరిగిందని శ్రీ రాజమల్లు పేర్కొన్నారు.

శ్రీ పోతుల గున్నయ్యకు శాసనసభ నివాళులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— 20 సంవత్సరాలపాటు లెజిస్లేటర్‌గా వున్న శ్రీ పోతుల గున్నయ్య మృతివల్ల శాసనసభ నేడు సంతాపం ప్రకటించింది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంపై ప్రసంగిస్తూ పలువురు సభ్యులు శ్రీ గున్నయ్యకు శ్రద్ధాంజలి ఘటించారు.

హరిజనుడైన శ్రీగున్నయ్య సామాన్యుడిగా జన్మించి లెక్కలేనిదిగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని సభ్యులు కొనియాడారు.

అయితే తరగతి వరకు చదువుకున్న శ్రీ గున్నయ్య కొంతకాలం గ్రామ అలంగా పనిచేశారు.

శ్రీయుతులు వంకా సత్యనారాయణ, శ్రీనివాసులురెడ్డి, కె. రంగారావు, చీకటి వెంకటరామయ్య, ఎ. శ్రీరాములు, ఓంకార్, పి. వి. కె. రావు, మంత్రులు శ్రీయుతులు లక్ష్మణదాసు, కృష్ణమూర్తి నాయుడు, కె. రాజమల్లు, బత్తిన మల్లారావు ప్రభృతులు ప్రసంగించారు.

సభ్యులు వెలువరించిన అభిప్రాయాలతో స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి ఏకీభవించారు. తర్వాత సభ సంతాప తీర్మానాన్ని ఆమోదించింది.

60 లక్షల నగదు, ఆభరణాలు స్వాధీనం

బెంగుళూరులో ఆదాయం పన్ను అధికారుల దాడి

బెంగుళూరు, ఆగస్టు 1— ఇక్కడి ఒక వ్యాపార సంస్థ పన్నుచెల్లిస్తున్న ఆ సంస్థ విభాగాలపై జరిపిన దాడులలో మొత్తం 60 లక్షల రూపాయల నగదు ఆభరణాలు అదాయం పన్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

మొత్తం, నెల రోజుల కిందట ఈ సంస్థపై దాడి జరిగింది. పెక్కు డూప్లికేటు అకౌంటు పుస్తకాలు, వత్రాలు సేవర్స్‌కూడా అధికారులు వశపరచుకున్నారు.

ఆగస్టు తొమ్మిదిన "సుహృద్భావ దినం"

ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 1— అవినీతికి, దుర్వినియోగానకు వ్యతిరేకంగా పోరాడుతున్న బీహార్ ప్రజల పట్ల సంఘీభావ ప్రదర్శన చేయడానికు ఆగస్టు తొమ్మిదిన "సుహృద్భావ దినం" జరపాలని పెక్కు ప్రతిపక్షాల నాయకులు నేడు పిలుపునిచ్చారు.

బాబు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, ఇందుకు ఆగస్టు తొమ్మిది యుక్తమైన దినమని పేర్కొన్నారు. మహాత్మా గాంధి నేతృత్వంలో యువజనులు స్వాతంత్ర్య సమరంలో కి దూకిన చారిత్రాత్మక దినమని వారు తమ ప్రకటనలో వివరించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌లో వారి మిత్రులు పెద్ద ఉద్యమం తలపెట్టారని వారు ఆరోపించారు.

జార్జి ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

విశాఖపట్నం బస్సు ఉద్యమానికై ఎదురుచూడక, చిన్న చిన్న గ్రూపులుగా దీక్షా వ్యాప్తంగా ఆందోళన ప్రారంభించాలని విద్యార్థులకు సోషలిస్టు నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1— లోక్‌సభలో భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌లో కర్మాగారం నిర్మాణం ఏడవ ఉద్యోగిని అతని అభివృద్ధికి అనుగుణంగా జరిపి చేయడం జరగదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు లోకసభలో హామీఇచ్చారు.

అయిదవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల సంఖ్య 45 వేలనుంచి 60 వేలకు పెరగనున్నదని శ్రీ పాయ్ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ధరల పెరుగుదల

నిత్య వస్తువులు, ఆహారధాన్యాలు, పప్పులు లేకుండా వ్యవసాయానికి, పరిశ్రమలకు అత్యవసర వస్తువుల ధరలు 40 నుంచి 50 శాతం పెరిగిన మూడేండ్లలో పెరగకుండా వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో తెలియచేశారు.

సిఫారసుల పరిశీలన

విద్యుత్తుకు సంబంధించిన పరికరాలు, వస్తువుల కమిటీ సిఫారసులను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదని వాణిజ్య శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడు రాజ్యసభలో చెప్పారు.

మొదటి శాస్త్రీయ ఉపగ్రహం

మొట్టమొదట రష్యా శాస్త్రీయ ఉపగ్రహాన్ని 1974 డిసెంబరు చివరనాటికి ప్రయోగించనున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో చెప్పారు.

నాగ విద్రోహులతో ఒప్పందం

నాగ విద్రోహులతో సంప్రతింపుల ద్వారా పరిష్కారం సమస్యకేనని ప్రభుత్వం నేడు స్పష్టంగా ప్రకటించింది.

హోం శాఖ సహాయ మంత్రి శ్రీ రామ్ నివాస్ మిర్ధా నేడు రాజ్యసభలో శ్రీ ఎన్ ఆర్ చౌదరి ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలియజేశారు.

ఇండియా పైఖరి

జమ్ము-కాశ్మీర్‌లో పాకిస్తాన్ కొంత భాగాన్ని అక్రమంగా ఆక్రమించుకొనడాన్ని సంప్రతింపుల ద్వారా, శాంతియుతంగా పరిష్కరించు కోవడమే ఇండియా విధానమని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ నేడు లోకసభలో తెలియచేశారు.

శ్రీ లంకలో పశుసంపర్థక కేంద్రాల ఏర్పాటు

శ్రీ లంకలో పశువులు, గొర్రెల పరిపర్థక కేంద్రాలను నెలకొల్పడానికి ఇండియా సంకల్పించింది. వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ బి.పి. మౌర్య నేడు రాజ్యసభలో తెలియచేశారు.

"అమెరికా పైఖరిలో మార్పులేదు"

పాకిస్తాన్, ఇండియాలకు ఆయుధ సహాయాన్ని నిలిపివేస్తూ గైకొన్న నిర్ణయంలో మార్పేమీలేదని అమెరికా ప్రభుత్వం మూడవ ప్రాయంగా తెలిపింది. విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు లోకసభలో వెల్లడించారు.

కేరళలో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ

హిందూస్థాన్ పేపర్ కార్పొరేషన్ వారి

గన్నవరం బాలిక అపహరణ కేసు

ముద్దాయి అరెస్టు

(ఆంధ్రజ్యోతి విలేకరి)

పెద అవుటపల్లి, ఆగస్టు 1— కృష్ణా జిల్లా గన్నవరంలో చదివిన పి. వరి మూడవ తెదిన జరిగిన 13 ఏళ్ళ బాలిక అపహరణ కేసు జిల్లాకు రిజిస్ట్రేషన్ గన్నవరం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. వి. రంగారావు గన్నవరం జడిషియల్ మజిస్ట్రేట్ కోర్టులో ఇటీవల దాఖలు చేశారు.

కేసు వివరం ఈ కింది విధంగా వున్నది: "గన్నవరం బాలికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుకున్న 13 ఏళ్ళ బాలిక గన్నవరంలో ఒక అపార్టుమెంటులో పనిచేస్తున్న అంబటిపూడి శ్రీనివాసరావు, ఆతని భార్య రాజ్యలక్ష్మి విజయవాడ మూసారంబాగులో నివసులు. వస్త్రాలను కొనడానికి అని చెప్పి తీసుకవెళ్ళారు.

అక్కడి నుంచి వారు తదుపరి, కాళహస్తి, మార్కాపురం, శ్రీశైలం, మహానంది, మంత్రాలయం, రాయచూర్ షాదీ, గుల్బర్గా, షోలాపూర్ వాడి, పండరిపురం, హైదరాబాద్ తిరిగి హైదరాబాద్ చేరారు.

శ్రీమతి రాజ్యలక్ష్మికి సంతానం లేదు. ఆ కారణంగా అపహరించిన బాలికకు చదువు పరిశీలనలంతంగా అతను మంగళసూత్రం కట్టాడు. షోలాపూర్‌లో ఒక గది తీసుకొని బాలికను శ్రీనివాసరావు చెరిచాడు.

తరువాత మే నెల 28వ తేదీన హైదరాబాద్‌లో పోలీసులు ముద్దాయిని పట్టుకొని, ఇక్కడి పోలీసులకు తెలియజేశారు. ఇక్కడి పోలీసులు వెళ్ళి శ్రీనివాసరావును అరెస్టు చేసి తీసుకవచ్చారు.

దుర్భిక్షంపట్ల అసెంబ్లీలో అన్నిపార్టీలసభ్యులఆందోళన

పరిస్థితిని గమనిస్తున్నట్టు మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— వానలు లేక పోవడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడుతుండని నేడు శాసనసభలో పలువురు సభ్యులు తీవ్రమైన ఆందోళన వ్యక్తంచేశారు.

ఆహారధాన్యాల ధరలు నిరాటంకంగా పెరిగిపోవడం పట్ల కూడా ఆందోళనచెందారు. పరిస్థితి తమకుమించిపోకుండా అవసరమైన చర్యలను సత్వరమే గైకొనాలని ప్రభుత్వాన్ని కోరారు.

దుర్భిక్ష పరిస్థితిపై శ్రీ పి. సత్యనారాయణ ఇచ్చిన నోటీసు మంత్రి వెల్లడించిన పాలనా తీర్మానంపై చర్చలో ప్రసంగిస్తూ అలా కోరారు.

చర్చకు విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు సమాధానమిస్తూ ఈ సంవత్సరం వానలు సకాలంలో పడకపోవడం తో పంటలు ఎండిపోవడం ఆందోళనకరంగా లేదని అంగీకరించారు.

పరిస్థితి ప్రభుత్వం గమనిస్తున్నదని, పరిస్థితిపై వారం వారం నివేదికలు సంపాదించేందుకు జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్టు మంత్రి శ్రీ మండలి వివరించారు.

పరిస్థితి ఈ సమస్యపై సమీక్ష జరుగుతుందని, అవసరమైతే కార్యక్రమాల విషయంలో మార్పులు గైకొనడం జరుగుతుందని ప్రకటించారు.

రాయలసీమ, తెలంగాణాలలో వర్షాలు మే నెలలో ఆశించినంగా పడినట్టు కోస్తా జిల్లాలలో తక్కువ పడ్డాయి. అయితే ఇటీవల ఎడతెగని వర్షాలు తలసమీపాయి మొత్తం మీద రాష్ట్రంలో జూన్‌లో వర్షాలు చాలా తక్కువగావున్నవని అన్నారు.

జులైలో వర్షాలు తగినంతగా పడలేదని, కనీసం పెద్ద ప్రాంతాలలో పరిస్థితులనన్నా లేవని, అయితే తెలంగాణాలో 80 శాతం రాయలసీమలో 40 శాతం పడినట్టు మంత్రి శ్రీ మండలి ప్రకటించారు.

నిరాశపడ్డాడం జిల్లాలో పట్టణాలపం కొరత ఏర్పడిన సమాచారం అందిందని విద్యా మంత్రి వివరించారు.

ఇంతవరకు తీసుకొన్న చర్యలను వివరిస్తూ నిరాశపడ్డాడం జిల్లాకు పోలీసు కార్యక్రమాలు, మండిపోయే బాబుల త్రాగునీటికి 54 లక్షలు, శ్రీకాకుళం జిల్లాకు 21 లక్షలు మొత్తం గోదావరి జిల్లాకు ఎనిమిది లక్షలు కేటాయించినట్టు అయన చెప్పారు.

అన్ని జిల్లాలకంటె నిరాశపడ్డాడం జిల్లాలో పెక్కు ప్రాంతాలు దుర్భిక్షానికి బాగా గురైనవని మంత్రి అంగీకరించారు.

పశువులకు త్రాగునీటి సౌకర్యం చర్చకు స్పీకర్ అంగీకరించారు.

తొలుత శ్రీయుతులు సత్యనారాయణ, కె. కె. ఎ. ఎస్ రాజు, కె. వి. ఎస్. విద్యాధరరాజు, వి. వి. సూర్యనారాయణరాజు, కె. అప్పారావు దొర, ఆర్. వి. ఎస్. ఎస్ సత్యనారాయణరాజు, గంటా సూర్యనారాయణ విగ్రహపట్టణం జిల్

అభిశంసనకు తలఒగ్గడానికి రిచర్డ్ నిక్సన్ సంసిద్ధత

వెంటనే సెనెట్ విచారణ ఎదుర్కొనడానికి అవకాశ మివ్వాలని ప్రెసిడెంట్ కోరవచ్చునట

వాషింగటన్, ఆగస్టు 1— అమెరికా ప్రజా ప్రతినిధుల సభచే అభిశంసనకు గురవుతూండగా, సెనెట్ జరపబోయే విచారణకు వెంటనే సంసిద్ధం కావాలన్న వ్యూహాన్ని గురించి ప్రెసిడెంట్ నిక్సన్ ఆలోచిస్తున్నట్లు ఆయన సహాయకులు పాత్రికేయులతో నిన్న సూచించారు.

ప్రజా ప్రతినిధుల సభలో దీర్ఘకాలం తర్జనభర్జనలు తనను సంబంధే అభిశంసించి, సెనెట్ విచారణను ఎదుర్కొనడానికి తనకు అవకాశం కల్పించాలని ప్రెసిడెంట్ నిక్సన్ ప్రజా ప్రతినిధుల సభకు విజ్ఞప్తిచేసే అవకాశం లేకపోలేదని శ్రీ బుకనన్ తెలియజేశారు.

అయితే ఈ విషయమై ఇంకా ఎట్టి నిర్ణయం జరగలేదని, ప్రజా ప్రతినిధుల సభలో తనకు వ్యతిరేకంగా ఓటింగ్ జరగడాన్ని నివారించడానికి వైట్ హౌస్ ప్రయత్నించవచ్చునని ఆయన సూచించారు.

తనను అభిశంసించడానికి కారణం కాగల అభియోగాన్ని తాను జరిపినట్లు పాత్యం ఏమీ లేదన్న తన వాదాన్ని ప్రెసిడెంట్ నిక్సన్ సమర్థించుకునేందుకు ప్రయత్నించగలరని కూడా ఆయన అన్నారు.

నిక్సన్ మాజీ సలహాదారు ఎర్లిచ్‌మన్‌కు ఖైదు

వాటర్‌గేట్ కుంభకోణంలో శిక్షకు గురైన మాజీ ప్రెసిడెంట్ నిక్సన్ మాజీ సలహాదారు జాన్ ఎర్లిచ్‌మన్‌కు జైలు శిక్షను విధించారు. జడ్జి ఇచ్చిన తీర్పుకు శిక్ష పడినంతగానే ఎర్లిచ్‌మన్ మాట్లాడుతూ తాను నిర్దోషినని తెలియజేశారు.

వైట్‌హౌస్ ప్రతినిధి వారెన్ ఆశాభావం

ప్రజా ప్రతినిధుల సభ ప్రెసిడెంట్ నిక్సన్‌ను అభిశంసించే మార్గాన్ని చేపట్టాడని, వైట్ హౌస్ ప్రతినిధి గెర్హార్ట్ వారెన్ వ్యక్తం చేశారు.

ప్రెసిడెంట్ నిక్సన్ ఏ అభిశంసనకు గురిపెట్టిన మూడు మార్గాలను సవరించడం మంచి ప్రజాప్రతినిధుల సభను నిర్వహించే విధంగా వ్యతిరేకించడానికి జుడిషియరీ కమిటీలో ఏ ఏడు మంది ప్రముఖ రిపబ్లికన్ సభ్యులు అంగీకరించారు.

16 వేలలో మారుతి కారు

న్యూఢిల్లీ, జూలై 31— ఏటా 50 వేల కార్లు ఉత్పత్తి చేయడానికి పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ మారుతి లిమిటెడ్ సంస్థకు లైసెన్సు ఇచ్చింది.

ఈ కారు ధర 16 వేలు వుండగలదని అంచనా. ఈ కార్ల ఉత్పత్తి వచ్చే సంవత్సరం ఆరంభం కాగలదు.

నాటుబాంబు విసరగా ఒకరికి గాయాలు

అనంతపురం జిల్లా గ్రామంలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1. అనంతపురం జిల్లా తుమ్మలపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కోటిరెడ్డి రామిరెడ్డిపై మొన్న రాత్రి కొందరు నాటుబాంబు విసిరిన వలితంగా వ్యవసాయదారు లగిరి టు అధికారవర్గమానంవర్గ తెలుస్తున్నది.

ఇతనితో వున్న పూర్వపు వైమనస్యాన్ని దృష్టిలోవుంచుకొని మల్లారెడ్డి, నుచ్చిరెడ్డి, లక్ష్మీరెడ్డి పరిరెడ్డి అనుమానం కలిగి టుంబు విసిరారని అధికారవర్గం అభిప్రాయపడింది.

దేశంలో విద్యావంతులైన నిరుద్యోగులు

న్యూఢిల్లీ, ఆగస్టు 1— 1973 అంతానికి సంపాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో 82 18 లక్షల మంది ఉద్యోగార్థులు పేరు నమోదు చేసుకున్నారు. నేడు లోక్‌సభలో కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ దాదాగోవిందవిష్ణు తెలిపారు.

1972 లో నిరుద్యోగుల సంఖ్య 68 02 లక్షలు.

రామనాథపురం జిల్లా గ్రామంలో విద్యార్థుల అల్లర్లు

మదురై, ఆగస్టు 1— రామనాథపురం జిల్లా మనమ కుడి పాఠశాలకు చెందిన రెండు వర్గాలకు పైగా విద్యార్థులు, విస్ఫోటకాలు, పెట్రోల్ బాంబులు, కత్తులు, కర్రలతో పరస్పరం దాడి చేసుకున్నారు. నష్టంలోని రెండు విద్యా సంస్థలను మూసివేయాలని నిర్ణయించారు.

అంతకుముందు దాదాపు నిత్యావసర వస్తువుల ధరలకు సరళంగా ఊరేగింపు జరిగింది.



కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డి. పి. ధర్ నేడు చేజర్లవద్ద నాగార్జునసాగర్ నీరు వదలనున్న రోడ్డు-రెగ్యులేటర్

కమలా నెహ్రూ స్మారక తపాలా బిళ్ళ

ఉప రాష్ట్రపతిచే విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 1— నేడిక్కడి జరిగిన ఒక కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జాత్తీ శ్రీమతి కమలా నెహ్రూ 75 వ జయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని ముద్రించిన ఒక తపాలా బిళ్ళను విడుదలచేశారు.

నిధి వర్గాలతో డైమండ్ జుబిలీలోని 25 పైసల తపాలా బిళ్ళను విడుదలచేస్తూ శ్రీ జాత్తీ, అధ్యక్షురాలు శ్రీ, మహిళలు, ఉన్నతమైన ఆశయాలు కమలా నెహ్రూ జీవితాన్ని అంటిపెట్టుకొని వున్నాయని పేర్కొన్నారు.

కమ్యూనిస్టేతర మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సంతరిగినూ, అవకాశాలూ కార్యాగా, ప్రజాని ఇందిరా గాంధీ అల్లిగానే కాకుండా కమలా నెహ్రూ ప్రజాంబరి హృదయాలలో స్వాతంత్ర్య సమరసిద్ధురాలిగా, స్వంత వ్యక్తిత్వంతో పెనవేసుకుపోయారని అన్నారు.

ఆగస్టు 14వ తేదీన ఏడు పార్టీల సదస్సు

ఢిల్లీలో జరుగుతుందని నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1— కొందరు అనుకున్నట్టుగానే ఆగస్టు 14 వ తేదీన ఏడు ప్రతిపక్ష పార్టీల సదస్సు ఢిల్లీలో జరుగుతుందని శ్రీయుతులు రాజనారాయణ్, రామోదరం, పీలూమోడి, బలరాజ్ పురోకేలు మొన్న స్పష్టంచేశారు.

జార్జి ఫెర్నాండెజ్ ప్రకటనచేస్తూ, సదస్సును వాయిదాపడే సమస్యలేదన్నారు.

బి. కె. డి. నాయకులు శ్రీ జగజీత్ సింగ్ మొన్న లక్నో పత్రికాగోష్ఠిలో చేసిన ప్రకటనలపై కొంత గందరగోళం ఏర్పడిందని వారు అన్నారు.

కొత్త పార్టీ భారతీయ లోక్‌దళ్ ఆగస్టు 14 న తేదీన ఢిల్లీలో ప్రారంభమవుతుంది.

గిరిజన సంక్షేమ నివేదిక

అసెంబ్లీకి సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— అంతరాల సంఘం అధ్యక్షులు శ్రీమతి టి. అనూరాధమ్మ నేడు అసెంబ్లీలో, గిరిజన సంక్షేమానికి సంబంధించిన నివేదికను సమర్పించారు.

కేంద్ర ప్రభుత్వం నియమించిన అధ్యయన బృందం నివేదిక చేసిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం మోతుకూడెం వెలుగుమల్లి పరిధిలో ఎంతసేపు తప్పుడు తీసుకోవాలని కమిటి సూచించింది. గిరిజనుల అవసరాల దృష్ట్యా ఉద్యోగుల పొందే విధి విధానాలు ఏర్పాటు చేసినట్లు నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా సమాచారం యిస్తూ ఆమె వెల్లడించారు.

ఆదివాసీ సేవల విషయం రూపొందించడానికి అవసరమైన సమాచారాన్ని పేకరిస్తున్నట్టు తెలిపారు.

హేతుబద్ధమైన జాతీయ వేతన విధానం

కేంద్రంచే వివిధ అంశాల పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 1— హేతుబద్ధమైన జాతీయ వేతన విధానం రూపొందించడానికి వివిధ అంశాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఈ విషయం నేడు లోకసభలో తెలిపారు.

వేతనాలకు సంబంధించిన వివిధ విషయాలను పేర్కొనడానికి కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ కె. బి. రాయలు తెలిపారు.

వచ్చే ఏడు చైనీస్ పింగ్‌పాంగ్ బృందం ఇండియా సందర్శన

న్యూఢిల్లీ, ఆగస్టు 1— వచ్చే సంవత్సరం చైనీస్ పింగ్‌పాంగ్ బృందం ఒకటి ఇండియా సందర్శిస్తున్నందుకు ఆనందంగా వున్నదని విదేశాంగ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ సురేంద్రనాథ్ సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

అయితే రాష్ట్రదేశం విషయంలో చైనా వైఖరిలో సమూలమైన మార్పు ఏమీలేదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ సురేంద్రగారు ప్రశ్నకు సమాధానం చెబుతూ, శ్రీ సురేంద్ర సింగ్, రెండు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు ఏర్పాటు చేసుకునే విషయంలో పురోగతి సాధించినట్లు ఏమీ చెప్పలేదని కానవస్తుందని పేర్కొన్నారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

హైదరాబాద్, ఆగస్టు 1— వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్దుబాటు కొరకు 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్యోగాలను శ్రీ రాజారాం చెప్పారు. కడపన అతి నిలకడగా ఈ కార్యక్రమం జరుపనున్నట్టు ఆయన తెలియజేశారు.

రాజారాం వివరణ

విద్యుత్ కొరత తొలగినంతకాలం, ఇతర మార్గాలకై విద్యుత్ వలదని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు విద్యుత్శాఖ మంత్రి శ్రీ టి. రాజారాం చెప్పారు. వాతావరణాలను బట్టి జీవంగా ఎంత వాడుకుంటే, అంతకే బిల్లు చెల్లిస్తారని ఆయన చెప్పారు.

కింగ్ జార్జి ఆసుపత్రి డాక్టర్‌లకు ఆహారం

నిరాశ్రయులు లేని కింగ్ జార్జి ఆసుపత్రిలో పనిచేస్తున్న, అసిస్టెంట్ సర్జన్‌లకు ఆహారం సరఫరా చేస్తున్నారని, ఈ ఆహారం బాగా వుండటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజారాం చెప్పారు.

ఉపాధ్యాయులకు ఉదార పింఛను పథకం

1968-1969-1.4.73 మధ్య పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు ఉదార పింఛను పథకం వర్తించే విషయం పరిశీలిస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ ఎం. సత్యనారాయణ చెప్పారు.

శ్రీమతి సుబ్బులక్ష్మికి విదేశీ అవార్డు

మనీలా, ఆగస్టు 1— పంచ వేల కార్మికులకు పేద ఆకలి అమోఘమైన దర్శకుడు ఏగా తన కర్తవ్యం సంగీతం, జీవనం కార్యక్రమాల ద్వారా ప్రజలు పేరొందిన శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి 1974 వ సంవత్సరానికి రామన్ మ్యాగసేసే అవార్డు పొందారు.

పంచమవేద చేసినందుకు ఆ అవార్డు ఇస్తారు. అవార్డు ఇచ్చినట్టు దర్శకులు ప్రకటించారు.

కౌన్సిల్ అధ్యక్షవర్గం: ఛైర్మన్ ప్రకటన

హైదరాబాద్, జూలై 31 — నేడు గురువారం శాసనమండలిలో చైర్మన్ శ్రీ విశ్వనాథ వెంకటసుబ్బయ్య ప్రకటించారు.

వారు శ్రీ ఎ. రంగారెడ్డి, శ్రీ కె. కమలాకర్ (కాంగ్రెస్), శ్రీ కె. ఎల్. నరసింహారావు (సి.పి.ఐ), శ్రీ వి. సి. కృష్ణారావు చెప్పారు.

తెలుగు టైపిస్టులకు ఉద్యోగాలు

అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— సచివాలయంలో సుమారు 71 మంది తెలుగు టైపిస్టులకు అవకాశం వచ్చినప్పుడు ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని శ్రీ సర్దార్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానంలో కార్మిక మంత్రి శ్రీ లక్ష్మణదాస్ లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంగా తెలియజేశారు.

డాక్టర్ కె. లక్ష్మీపతి వేసిన మరొక ప్రశ్నకు సమాధానంగా ఏప్రిల్ 30 వ తేదీనాటికి 6,02,212 మంది నిరుద్యోగులుగా తమ పేర్లను ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో నమోదు చేసుకున్నారనీనూ కార్మిక మంత్రి తెలియజేశారు.

శ్రీ పి. భుజంగరావు విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 1— సర్వీసులో వున్న తెలుగు పండితులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, గ్రేడ్ II తెలుగు పండితులు పోస్టులకు వారిని ఎన్నుకోవలసిందిగా కోరవలసిందిగా నిరుద్యోగ విద్యార్థులు విద్యాశాఖ డైరెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

డైరెక్టర్ అందుకు అవసరమైన ఉత్తర్వులు జారీచేసినట్టు శ్రీ భుజంగరావు తెలియజేశారు.

పశ్చిమగోదావరి జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టరు

బదిలీ విషయం పరిశీలనకు మంత్రి అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— పశ్చిమగోదావరి జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టరు బదిలీచేసే విషయం పరిశీలించేందుకు విద్యా మంత్రి శ్రీ ఎం. పి. శ్రీనివాసరావు నిన్న రాష్ట్ర శాసనసభలో అంగీకరించారు. ఆయన నేడు వచ్చిన అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

శ్రీ వంకా విద్యాసాగరాయణ ప్రశ్నకు అంతకుముందు మంత్రి సమాధానమిస్తూ, పెటేర్ పెంట్స్ డైరెక్టరు బదిలీ ప్రతిపాదన విధానాలే, మొత్తం 41 అభ్యర్థనలలో 21 సంవత్సరాల కొంత అనేక అనేకగా తిరస్కరించినట్టు చెప్పారు.

ఈ అనర్హతలకు సంబంధించి ఆరోపణలు నిజంగా జిల్లా రెవిన్యూ అధికారులు ఆరోపించారు. అనేకసార్లు వాల్పరిస్థితి వచ్చినప్పుడు ఆ విధమైన ప్రమేయం ద్వారా అనవసరంగా ఆపివేసి దర్యాప్తు జరపవలసిందిగా మంత్రి వివరించారు.

సైప్రస్‌కు సమితి శాంతి పరిరక్షణ దళం

భద్రతా సంఘం సమావేశంలో సోవియెట్ యూనియన్ వీటో

న్యూయార్క్, ఆగస్టు 1— సైప్రస్‌లో అల్లరులు తగ్గడానికి అదనపు సైనికదళాలు పంపి శాంతి పరిరక్షణ దళాలను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనపై నిన్న రాత్రి జరిగిన భద్రతా సంఘం సమావేశంలో సోవియెట్ ప్రతినిధి యాకోవ్ మాలిక్ వీటో చేశారు.

రష్యాకు చెందిన అనుకూల తిరుగుబాటు నాయకుడు నికోసియాలో పదవి చేపట్టిన తరువాత భద్రతా సంఘం సమావేశానికి వచ్చారు.

సోవియెట్ ప్రతినిధి తనకు అడ్డుకలు అందివచ్చకు సమావేశాన్ని రెండు గంటలపాటు వాయిదావేయాలని అయన కోరారు. అయితే ప్రెసిడెంట్ జనరల్ పెరిక్ డి పులారిస్ ఈ ప్రతిపాదనను తిరస్కరించారు. సైప్రస్‌లో సమితి దళాలను ప్రవేశపెట్టాలని ప్రతిపాదనను కొన్ని దేశాలు ముందుకు వుంచారు. అయితే, వెంటనే సోవియెట్ ప్రతినిధి వీటో చేశారు.

ఓటింగ్ జరిగిన వెంటనే ప్రజా కార్యవాదులు, బాల్కన్ భద్రతాసంఘంలో ఒక ప్రకటన చేస్తూ, సైప్రస్‌లోని టర్కీ ఆక్రమిత ప్రాంతాలనుంచి సమితి దళాలు తమ వెనక్కి తీసుకోవాలని అక్కడ వున్న టర్కిష్ సైనిక కార్యాలయం కోరినట్టు పేర్కొన్నారు.

సమితి దళాలకు వేరే మార్గం లేక అక్కడనుంచి నిష్క్రమించవలసి వచ్చిందని సమితి వర్గాలు వివరించాయి.

సోవియెట్ ప్రతినిధి మాలిక్ మాట్లాడుతూ తన ప్రతిపాదనను అంగీకరించడం కంటే మార్గం లేక పోయిందని అన్నారు.

సమితి దళాలను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనకు అనుకూలంగా 12 దేశాల ప్రతినిధులు రెండు (రష్యా, చైనా రష్యా) ఓటు చేశాయి. వైపు పాల్గొలేదు.

అశాశ్వతమైన రష్యా వ్యతిరేకంగా ఓటు చేయకపోవడంతో తీర్మానం వీగిపోయింది.

అదనపు దళాలకు ఐక్యరాజ్య సమితి విజ్ఞప్తి

నికోసియా, ఆగస్టు 1— యుద్ధ విరమణ సైప్రస్‌లో పరిస్థితి క్షీణించడంతో అదనపు సైనికదళాలను రాకి దాడులు చేసిన అనేకమందిని తరలించడం జరిగిందని మంత్రి వివరించారు.

పూనాలో బడ్జెట్ ప్రతులదగ్ధం

జనసంఘం కార్యకర్తల చర్య

పూనా, జూలై 31 — ఒకవంపులో నేడు తమవన్ నమర్పించిన బడ్జెట్ పెరిగిన ధరల ప్రకటన జనసంఘం కార్యకర్తలు నేటి వాయుత్రం ఇక్కడ జోగేశ్వరీ చౌకలో గల తమ పార్టీ కార్యాలయం ఎదుట బహిరంగంగా, బడ్జెట్‌కు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు.

ఈ ప్రదర్శనకు జనసంఘం యువజన విభాగం నిర్వహించింది.

ప్రజలు తగులబడే తూ. ప్రదర్శకులు బడ్జెట్ ప్రతిపాదనలు ఎండిపోకుండా దాడి చేశారు. అక్కడ మంత్రి శ్రీ తవాన్‌కు వ్యతిరేకంగా బాగా వారు నినాదాలు చేశారు.

అసలు బడ్జెట్ నుమించిన సప్లిమెంటరీ బడ్జెట్

న్యూఢిల్లీ, జూలై 31 నేడు లోక సభలో సమర్పించిన సప్లిమెంటరీ బడ్జెట్, గత ఫిబ్రవరిలో సమర్పించిన అసలు బడ్జెట్‌ను పెద్దదిగా వుంది.

1974-75 సంవత్సరాన్ని సప్లిమెంటరీ బడ్జెట్‌లో పేర్కొన్న వస్తువులకు పూర్తి సంవత్సరంలో 24 కోట్లు ఎక్కువ అవుతుంది.

నేటి వస్తువుల ప్రతిపాదనల్లో పూర్తి సంవత్సరానికి 232 కోట్ల రూపాయలు అదనంగా, ఫిబ్రవరి బడ్జెట్‌లో పేర్కొన్న వస్తువులకు 188 కోట్ల రూపాయలు మాత్రమే అవుతుంది.

నేటి బడ్జెట్‌వల్ల ఎకానమీ 444 కోట్ల రూపాయలు ఉపసంహరించినట్లే. మొత్తం 41 అభ్యర్థనలలో 21 సంవత్సరాల కొంత అనేక అనేకగా తిరస్కరించినట్టు చెప్పారు.

ఈ అనర్హతలకు సంబంధించి ఆరోపణలు నిజంగా జిల్లా రెవిన్యూ అధికారులు ఆరోపించారు. అనేకసార్లు వాల్పరిస్థితి వచ్చినప్పుడు ఆ విధమైన ప్రమేయం ద్వారా అనవసరంగా ఆపివేసి దర్యాప్తు జరపవలసిందిగా మంత్రి వివరించారు.

సిగరెట్ ప్యాకెట్ల ధరల పెరుగుదల

2 నుంచి 37½ పైసల వరకు

న్యూఢిల్లీ, జూలై 31— నేడు పదించిన వస్తువులలో, బీడి పొగాకు పొగాకు పెరిగిన ధరలు అమలు చ్రాండేసు బీడి పెరిగిన ధరలు ప్రతిపాదనలు ఎండిపోకుండా దాడి చేశారు. అక్కడ మంత్రి శ్రీ తవాన్‌కు వ్యతిరేకంగా బాగా వారు నినాదాలు చేశారు.

ద్రవ్యోల్బణం, ధరలను పెంచే బడ్జెటు : వివిధ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 31— కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ తవాన్ నేడు ప్రతిపాదించిన అనూహ్య బడ్జెట్ ద్రవ్యోల్బణాన్ని లేదా లోటుబడ్జెట్ విధానాన్ని పరిమితంగా ఉపయోగించుకోవలసిన నిరాశాజనకాన్ని వివిధ వారికి ఎంపిక పార్టీలు మరియు వర్తకుల వ్యాఖ్యానించారు.

మద్రాసు సాక్ ఎక్స్ఛేంజి ప్రెసిడెంట్ విమర్శ

అనుబంధ బడ్జెట్ ప్రతిపాదన మొత్తం ప్రభావం కింద ద్రవ్యోల్బణం మరింతగా పెరగాలని ప్రభుత్వం ఆశించిన లక్ష్యానికి విరుద్ధ పరిణామాలు చేకూర్చగలదని మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి ప్రెసిడెంట్ శ్రీ ఎం. ఎస్. కనుమయిడియార్ అన్నారు.

అసలు చెల్లింపు ఆర్థిక వ్యవస్థకు ఈ కొత్త సమస్యలు పరిణామాలే చేకూర్చగలవని ఆయన అన్నారు.

కొత్త వస్తువులలో 84 శాతం వరకు పరోక్షంగా ఎగుమతి చేసేవి, అందుచేత అవి జనసామాన్యంపై ఎక్కువగా రాష్ట్రవ్యాప్తంగా జనసంఘం వస్తుంది శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి అన్నారు.

శ్రీ మధులిమాయె వ్యాఖ్య

కొత్త వస్తువులపై పోలీసులు వాయకులు శ్రీ మధులిమాయే వ్యాఖ్యానిస్తూ ఈ వస్తువులకు పరిధిని పెంచగలవు. ద్రవ్యోల్బణం పెరుగుతోందని అన్నారు.

శ్రీ లక్కరాజు మిశ్రా (స్వతంత్ర) కూడా ద్రవ్యోల్బణం పెరిగే బడ్జెటు అన్నారు.

శ్రీ తవాన్ ఎయిర్‌కండిషనర్లు, రెఫ్రిజిరేటర్లు పోలీసులు సామాన్యులు వాడే వస్తువులపై పన్నులు వేశారని అన్నారు.

శ్రీ ఎన్. జి. గోరే

వ్యవసాయ రంగం నుంచి వనరుల సమీకరణకు శ్రీ తవాన్ ఎట్టి ప్రయత్నం చేయలేదని అన్నారు.

కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ కృష్ణకాంత్ వ్యాఖ్యానిస్తూ ధరలు పెరుగుతూ వస్తే ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థపై పెత్తనం చేలాయించుకోలేదని అన్నారు.

శ్రీ కె. కె. బిర్లా వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 31— ఆర్థిక మంత్రి టీటీ కర్తవ్యం ధరల పెరుగుదల అరికట్టడం అన్న వంతయ్యాయి దాత రాజీనామా, పారిశ్రామిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. కె. బిర్లా వ్యాఖ్యానించారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టే విధంగా ఉత్పత్తి పెంచడానికి శ్రీ తవాన్ ఎటువంటి చర్యలు చూపించలేదని ఆయన వ్యాఖ్యానించారు.

వారి మీద పన్నులు వస్తువులపై పన్నులు పెంచడంవల్ల వారి పరిశ్రమ పారిశ్రామిక వ్యయాలు పెంచాయని శ్రీ బిర్లా అన్నారు.

రాష్ట్ర వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుని వ్యాఖ్య

